ఓ కొబ్బరికాయ ఇవ్వండి 'అందో మృదుమధురమైన కంఠం.'

'మంచిది' అని నీళ్లున్న కొబ్బరికాయను ఏరి ఇస్తూ ఆవిడ వైపు చూసాను అంతే.

కళ్ళను ఎటు మలుపుదామన్నా మళ్ళిచావలేదు. రెప్పా పడలేదు. అట్టాగా చూస్తుండిపోయాను. ఆవిడ మాత్రం చేతిలో పైసలు పడేసి వెళ్ళిపోయింది.

గర్భ గుడిలోకి వెళ్ళిందాకా చూపు మరో వైపు మళ్ళలేదు. అబ్బ ఏమి అందం? కట్టూ, బొట్టూ ఎంత హోమ్లీగా, లవ్‌లీగా ఉంది. చూడగానే అంతులేని ఆకర్షణతో పాటు ఎంతో గౌరవ భావం కూడా కల్గింది. ఇలాంటి ఇల్లాలు ఉన్న మగవాడెంతో ధన్యుడు అనిపించింది. చివరికి ఆవిడ నడక తీరుకూడా అంత ఇదిగా మనస్సుపై ముద్రవేసింది.

ఇక లాభం లేదనుకొని కొట్టు కట్టేసారేసి గుడిమెట్లు దాపుకొచ్చి ఆవిడ రాకకై ఎదురు చూడసాగాను.

దిగివస్తోంది.

అవును ఆవిడే. మరొకరెవరూ అలా నడవ లేరు.

అటుగా చూస్తూ నిల్చుండిపోయాను.

అన్నిమెట్లూ దిగి క్రిందికొచ్చింది. కరుణించిన దేవతలా నన్ను చూసింది.

ఓ క్షణం ఆగింది.

కొట్టు కట్టేసారేంటి? అని పలకరించింది.

నన్నేనా? అనుకున్నాను చుట్టూరా ఎవ్వరూ లేరు గనుక నన్నే అయివుంటుంది.

ఆ అన్నాను తడబాటుగా.

ఆవిడ నడుస్తుంది.

వెనక నడిచాను. నడుస్తూ ప్రక్కకు చేరాను.

అలా కొంతదూరం నడిచాక ఎక్కడుంటు న్నారు? అనడిగాను.

'శిరంవారి సత్రపు ప్రక్కన అంది.

'ఉద్యోగం కానీ చేస్తున్నారా?'

తల అడ్డంగా ఊపింది.

'ఫ్యామిలీతో ఉంటున్నారా?'

'ఆ! మా అమ్మా, మావారూ, నేనూ ఉంటున్నాం.'

'లోగా ఎక్కడుండేవారు?'

'మాది' ఆసిఫాబాద్. మావారికేమో ఇక్కడ స్థిరాస్తులున్నాయి.

మీవారేం చేస్తుంటారు అన్నాను.

ఆగింది. ఆవిడ మొఖం వాడిపోయింది. ఏం చేయడం లేదు. అయినా ఆయనకు కళ్ళు లెవ్వు అంది.

'పుట్టుగుడ్డా?'

'కాదు యాక్సిడెంటులో పోయినయ్'

అయామ్‌సారీ! మీ మనస్సు నొప్పించాను.

దానిదేముందిలెండి అని ఆగి 'మీ ఇల్లు ఇటేనా?' అంది.

'కాదు'

మరి మీరు ఇటుగా ఎందుకొస్తున్నట్టు? అంది.

అవును ఇటెందుకొస్తున్నాను? అనుకొని ఓ అదా! మీతో మాట్లాడుతూ అలాగే అని ఆగాను.

ఆవిడ నడిచింది.

మీ పేరు? అడిగాను వెనక్కి మళ్ళుతూ.

'ఎందుకు? అన్నట్లుగా చూసి 'శ్రీలత' అని చెప్పింది.

అది మొదలు శ్రీలత ప్రతి శుక్రవారం గుడికి వస్తూనే ఉంది.

కొబ్బరికాయలు ఇస్తూనే వున్నాను.

ఒకనాడు గుడి నుంచి క్రిందికి వచ్చాక విడిచిన చెప్పులు తొడుక్కునేందుకు కొట్టు దగ్గరకు వచ్చి ఓ క్షణం నా వైపు చూస్తూ నిల్చుంది.

నిజంగా పరవశత్వం కలిగింది నాకు.

'ఏమిటి?' అని అడిగాను లేచి.

'ఇదేం ఖర్మోకానీ, నేను దేవాలయానికి వచ్చినా అనుమానిస్తున్నాడు' అంది కంట్లో ఉబికిన నీటిని వత్తుకుంటూ.

అనుమానించడమా? మిమ్మల్నా? అసలువాడు మనిషేనా? అన్నాను దగ్గిరగా జరిగి సముదాయించు తున్నట్లుగా.

ఇక వెళ్తాను అంది.

ఓ కొబ్బరి బొండాం త్రాగి వెళ్ళండి అన్నాను.

ఎవరైనా చూస్తారు అంది.

నవ్వాను పెద్దగా.

ఏమిటా నవ్వు? అంది మెల్లిగా.

కొబ్బరికాయల కొట్టు ముందు నిల్చుని కొబ్బరి బొండాలు త్రాగక ఏం చేస్తారంటూ అన్నాను నవ్వుతూ.

"మీరు బాగా నవ్వుతారు అంది నా వైపు చూస్తూ.

" ఆగిపోయాను శ్రీలత కళ్ళలోకి చూసి తల వంచుకుంది.

'శ్రీలతా! పెళ్ళి అంటూ చేసుకుంటే మీలాంటి అమ్మాయి అయితేనే చేసుకుంటాను అన్నాను.'

అంతలా మీకు నచ్చానా? అంది సిగ్గుపడుతూ. బుగ్గలు ఎరుపెక్కినయి. నచ్చడమా? సంయుక్తను పృధ్వీరాజ్‌లా ఎత్తుకపోయి పెళ్ళాడాలని వుంది!

నాకు పెళ్ళయింది అంది.

గబుక్కున నాపేసుకొని ఏదేదో చేయాలని పించేంత ఊపు తక్కువ దిగిపోయింది.

శ్రీలతేమో నేను వెళ్తున్నాను అంది నడుస్తూ.

'లతా! వెళ్దువుగానీ, కానీ నీ భర్తను వదులుకోరాదూ? అన్నాను.'

'నాకు తాళిగట్టిన భర్త ఆయన' అని చకచకా వెళ్ళిపోయింది.

# ప్రేమ?

## చాహిశివకోటి


'శ్రీలతకు పెళ్ళికావడం, ఎంత దురదృష్టం' అనిపించింది.

'శ్రీలతను పెళ్ళాడడం ఎలా ఎట్లాగైనా పెళ్ళాడాలి! అనిపించిది కాని ఎలా? అన్నది అంత స్పష్టంగా బోధపడి చావలేదు. ఈ ఆలోచనతో కంటిపైకి కునుకు రాలేదు.'

అలవోకగా కళ్ళు మూసుకున్నా శ్రీలత అద్భుత సౌందర్యం కనిపించసాగింది. ఆవిడను ఇల్లాలుగా పొందని బ్రతుకు బొత్తిగా వ్యర్థం, నిరుపయోగం అనిపించింది. తెల్లవారింది.

కళ్ళు ఎర్రగా దొబ్బలయినట్టుగా అయి మండుతున్నాయి. మరి కొట్టు తెరవాలి. శనివారం అనుకుంటూ బలవంతంగా లేచి కాలకృత్యాలు తీర్చుకుని స్నానపానాదుల ముగించి కొట్టు తెరి చాను. అయితే...

గుడి దగ్గరికొచ్చే ప్రతి వయసు గుంటా శ్రీలతలానే కనిపించసాగింది.



ఇదేదో పిచ్చిపాపుకే వచ్చిందనిపించి అతి జాగ్రత్తగా నన్ను దగ్గర పెట్టుకొని బేరంలోనికి దిగాను. ఆ సాయంత్రం బాగా మసకపడే సమయంలో శ్రీలత లాంటి అమ్మాయొకటి వచ్చి కొబ్బరికాయ అడిగింది. కంఠం కూడా అలాగే అనిపించింది. అయినా నిగ్రహంగా ఉండి పోయాను. కొబ్బరికాయ తీసుకొని పైసలిచ్చి పల్కరించింది. శ్రీలతలాంటి అమ్మాయి కాదు శ్రీలతే. ఆతృతగా లేచి దగ్గరగా నడచి శ్రీలతా! నువ్వేనా? అని అడిగాను.

అక్కడే నిలబడింది శ్రీలత నా వైపు తదేకంగా చూసి 'అసలు నీకేమయింది. ఆ కళ్ళేమిటి అలా వున్నాయి. నిద్రపోలేదా? తెల్లారగట్ల మెలుకువ వచ్చి కూర్చుంటే నా నదుంపై మంచినీళ్ళ చెంబుతో కొట్టి ఎవడు గుర్తొచ్చాడేంది? లేచావు? అన్నాడు. అప్పుడు నిజంగా నువ్వే గుర్తుకొచ్చావు అంటూ మరీ దగ్గరకొచ్చింది కళ్ళు తుడుచుకుంటూ. కొబ్బరిబొండాల మధ్య నుంచి బయటకు దూకి ఆవిడ వెంట పరుగెత్తి గుడిమెట్లు ఎక్కాలనిపించింది. వెంటనే బయటకు దూకుడుగా దూకాను కూడా. కానీ శ్రీలతను వెంబడించలేకపోయాను. ఆజుబాజులలో చాలామంది తెల్సినవాళ్ళు కనిపించారు. అంచేత లత క్రిందికి దిగిందాకా గుడిమెట్లు దాపునే నిల్చుండి పోయాను. మెట్లు దిగిన శ్రీలత మెట్ల దగ్గరున్న ముష్టి వెధవలకు కొబ్బరి ఫలహారం పెడుతూ నాచేతి లోనూ ఓ ముక్కని విదిలించింది

చెప్పులకోసం నా కొట్టు దిశగా నడచింది. మెల్లిగా వెనకవచ్చి ఆవిడ చెప్పులు తొడుక్కుంటుండగా 'లతా! నువ్వు లేందే నేను బ్రతకలేననిపిస్తుంది' అన్నాను.

'నాకూ అలానే ఉంది' అన్నట్లుగా ఓ చూపుచూసి నేను వివాహితను గదా! అంది.

'అహల్య భర్త ఉండగా దేవరాజును కోరుకొని సుఖించలేదా?' అన్నాను.


'అందుకే గదా శ్రీరామపాదం తగిలిందాకా రాయి అయింది' అంటూ నడచింది.

ఎంత అందంగా ఉంది నీ ఆ నడక.

మనసంతా గంగవెర్రులెత్తినట్టయింది. కొట్లో అరక్షణం ఉండ బుద్ధికాలేదు. ఏంచేయాలో తోచ లేదు. కానీ ఆలోచనలు మాత్రం తలలోని నరాలు చిట్లుతాయనిపించేంత దాకా ఆగి చావలేదు.

కొంపకు చేరి తలారా చాలాసేపు స్నానం చేస్తేగాని కొంతలో కొంత ప్రశాంతత చేకూరలేదు.

## అందుకే



పుస్తకం చేతబట్టి ఒకటే ఏడుపు తీస్తున్న కొడుకుతో తండ్రి...

"ఏమిట్రా అలా పుస్తకం తీసి ఏడుస్తున్నావ్. ఏమైంది?"

"మీరేగా ఇందాక అలా జులాయి వెధవలా గాలికి తిరగకపోతే పుస్తకం తీసి ఏడ్వమన్నారు అందుకే..." చెప్పాడు సదరు పుత్రరత్నం.

— కళావ్యాస్

## అప్పటిదాకా




సుశీల, రఘు పార్కులో కూచొని అరగంట నేటి నుంచి ఒకర్నొకరు గుచ్చిగుచ్చి చూసుకుంటున్నారు.

"డియర్... ఇంకా ఎన్నాళ్ళిలా..." బాధగా అడిగింది సుశీల.

"నా పెళ్ళయ్యేదాక" అని చెప్పి నాలుక కరుచుకున్నాడు సదరు ప్రియుడు.

— "సువర్ణ" శ్రీ, నంద్యాల

గుడ్డోడి నాటకం చాలా కఠినమైందని త్వరలోనే అర్థమైంది. అనుమానించడంతోనే ఆగక దెబ్బలు కూడా కొడతాడు. గుడ్డి వెధవ గనుక ఆవిడ సౌకుమార్యపు సౌందర్యం అర్థమై చావదు.

అందమైన పుష్పము ఆరాధనకుపయోగించాలి. లేదా దాని సౌందర్యాన్ని ఆస్వాదించాలి గానీ చెప్పుక్రింద వేసి నపానపా తొక్కడం మనిషన్నవాడు చేయాల్సిన పనికాదు గదా. అందుకే శ్రీలతను నాదానిగా చేసుకునేందుకు అతి త్వరగా ఏదో ఒకమార్గం వెతకాలి అనుకున్నాను. ఇలా ఆలోచన చేస్తున్నప్పుడు అసలీ గుడ్డివెధవను లేపేస్తే? అనిపించింది.

అవును లేపేయడమే మంచిది. మొదట శ్రీలత యితే బయట పడుతుంది. ఆ తరువాత మెల్లిగా ఆదర్శ వివాహం పేరిట ఇల్లాల్ని చేసుకోవచ్చు. అయితే అసలు వాణ్ణి లేపేయడం ఎలా?

ఇదో సమస్య అయికూర్చుంది.

మనసుంటే మార్గం దొరుకుతుందంటారు మనవారు.

నాకూ అలాగే కాంట్రాక్టు బేస్‌లో మనుష్యులను చంపేసే ఓ పార్టీ తగిలింది అతని పేరు 'దొరై.'

హంతకుడిలా అనిపించడు.

అమాయకుడిలా కనిపిస్తాడు.

పన్నెండు వేలకు అతగాడు బేరం కుదుర్చుకొని ఆరువేలు అడ్వాన్సుగా తీసుకొని వెళ్ళిపోయాడు.

వారం పదిరోజులు గడచింది.

గుడ్డోడు చావలేదు. దొరై కనిపించనూ లేదు.

ఆ శుక్రవారంనాడు శ్రీలత గుడికి వచ్చినపుడు 'మేం తిరుపతి కొండకు వెళ్తున్నాం' అంది.

'అందరూనా?' అన్నాను కోపంగా.

'నేనూ మా ఆయనా వెళ్తున్నాం.'

ఎన్నిరోజులుంటారేంది?

మళ్ళీ ఈ వారానికి ఇక్కడే ఉంటాం అంది తాపీగా

గుడి నుంచి తిరిగి వచ్చి ఇంటికి వెళ్ళిపోయింది.

అయితే వారం తిరగకుండానే శ్రీలత తెల్లచీరెతో ఊళ్ళోకొచ్చింది.

'ఇదేం అన్యాయంరా?' అని అడిగారు అమ్మలక్కలు.

'కోనేట్లోకి దిగి చనిపోయాడు' అంది ఏడుస్తూ.

'ఎలా?' అన్నారు వివరాలు తెల్సుకునేందుకు.

'స్నానం చేస్తున్నవాడు అకస్మాత్తుగా లోనికి జారాడట. ప్రక్కనే స్నానానికి రడీ అవుతున్న 'దొరై' అన్నతను పాపం నీళ్ళలోకి దుమికి శ్రీలత భర్తను కాపాడడానికి చాలా ప్రయత్నం చేసాడట. అదే ప్రాణాలకు తెగించి కానీ ధొరై శ్రీలత భర్తను బయటకు తీసుకొచ్చే సరికే చనిపోయి ఉన్నాడట.

ఈ మాటలు ఊళ్లో వినాక నాకు వళ్ళంతా దూదిపింజలాగయి గాలిలో ఓ క్షణకాలం తేలి నడచింది.

గుండె నవిలేంత పిచ్చి ఆనందము కలిగింది. 'శభాష్ దొరై దొరై జిందాబాద్ అని మైకు పెట్టి అరవాలనిపించింది. చుట్టూరా ఉన్న లోకం నాకేదో పిచ్చిపట్టిందనుకుంటారని చాలా ఇదిగా నిభాయించుకోవాల్సి వచ్చింది

దినవారాలు పూర్తయ్యాక ప్రశాంతంగా లతతో మాట్లాడి పెళ్ళాడేసెయ్యొచ్చు అనుకున్నాను. అప్పుడప్పుడు మాత్రం 'శ్రీలతను కలవాలి' అను మనస్సు ఆరాటపెడుతూనే ఉంది.

కాలం ఆగదు కదా.

గుడ్డివాని దినవారాలు పూర్తయినాయి.

ఈ లోపునే 'దొరై ఒకనాడు వచ్చి మిగిలిన సైకం తీసుకెళ్ళాడు.

ఇక శ్రీలతను పెండ్లాడడానికి అడ్డంకులేం లేవ్వుగదా! కాకపోతే "భర్త చనిపోయాక నెల తిరగకుండానే ఇలా తయారయిందేమిటి?" అంటారు.

అంతగా కాదూ! కూడదూ! అంటే ఇంకో రెండు నెలలు ఆగవచ్చు. అయితే మంచీచెడూ అంతా మాట్లాడి ఓ నిర్ణయానికైతే మొదట రావాలికదా! అనుకున్నాను మాట్లాడేందుకు ఓ మంచి రోజును చూసుకున్నాను.

ఆ రోజూ రానే వచ్చింది.

పొద్దుపొడవడాలూ, కూకడాలూ ఆగవు కదా!

ఆ వేళ సూర్యోదయానికి ముందే లేచి సుచిగా స్నానపానాదులు ముగించి వినాయకుడికి మనసారా నమస్కారం చేసుకొని తిరా శ్రీలత ఇంటికి బయలుదేరాను

ఆవిడ ఇల్లు దగ్గరవుతున్న కొద్దీ నా మనసంతా ఆనందంతో నిండిపోయింది. ఇల్లు మరీ దగ్గరకొచ్చింది.

ఆ మలుపు తిరిగితే మొదటిల్లే శ్రీలతది.

గుండె వేగం పెరిగింది. సిగ్గు దొంతరలు కమ్ముకొన్నాయి. అడుగులు తడబడినయి. నా కోరిక తీరబోతోందిగదా!

మలుపు తిరిగి ఇంటి ముందుకొచ్చి ఆగి తల ఎత్తాను

శ్రీలత ఇంటికి తాళం కన్ప కనిపించింది.

ప్రక్క ఇంటి రాంబాయమ్మను అడిగాను! శ్రీలత వారివ్వేది అని.

'రాత్రి ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయారు గదా! అంది.

నా నెత్తిన పిడుగు పడ్డట్టనిపించింది. వళ్ళు చెమట పట్టసాగింది. అయినా నిభాయించుకొని 'ఎక్కడికి వెళ్ళారేంది?' అనడిగాను.

'తెలీదు' అంది.

'ఇకరాదా?'

'వచ్చే వాళ్ళయితే సామానంతా సర్దుకొని ఎందుకు వెళ్ళిపోతారు? అని పూర్తి చావు కబురు చెప్పింది.

వెంట ఎవరన్నా ఉన్నారా? అమ్మా కూతుళ్ళేనా?

ఎవరో ఒకాయన ఉన్నాడు. రెండు ఆటోలు పట్టుకొచ్చి వాటిలో సామాను సర్దుకొని పోయారు అంది.

శ్రీలత ఎక్కడికి వెళ్ళి ఉంటుంది అనేది తెలియకపోయినా ఎప్పుడైనా తిరిగివస్తుంది అని మాత్రం అనిపించింది.

అంత బాధలోనూ ఈ భావనే కొంత ఊరట కల్గించింది.

లేకపోతే నిజంగా పిచ్చెక్కేదే.

నెల, రెండు నెలలు, మూడు నెలలు గడచిపోయినాయి. నేను మాత్రం శ్రీలతకోసం పిచ్చోడిలా ఎదురు చూస్తూనే ఉన్నాను. కానీ ఆవిడ జాడలేదు. శ్రీలత నా కళ్ళముంది నైదొలగడం లేదు. కన్నుమూసినా తెరచినా కన్పింవుగా కనిపించసాగింది. కొట్లో కూర్చోలేకపోయాను. ఇట్టా వ్యాపారంలో ఉంటే ఉన్నదీ, ఉంచుకున్నదీ రెండూ పోతాయనిపించి కొట్టును అమ్మేసాను.

ఆ తరువాత ఏంచేయాలో తోచలేదు.

అసలు ఏం చేద్దామన్నా చేయాలనిపించనూ లేదు.

నాకు చిన్ననాటి నుంచి ఫోటోగ్రఫీ అంటే చాలా ఇష్టం. కొంతకాలం ఓ ఫోటో స్టూడియోలో కూడా పనిచేసాను. అందుచేత ఓ వీడియో కెమేరా కొనుక్కొని అటు ఫంక్షన్లనూ వాటికీ వెళ్తాంటే కాలక్షేపమూ అవుతుంది. ఇటు పైసలూ వస్తాయి అనిపించి ఒకటికొన్నాను. ఇదే వృత్తిలో ఉన్న 'బాబు' అన్నతను నాతో కలిసాడు. ఇద్దరం కలిసి చేసుకుందామన్నాడు. సరేనన్నాను. పనిలో పడ్డాను. అయితేం? ఏ పనిలో ఉన్నా శ్రీలత మాత్రం నా మనస్సు నుంచి నైదొలగలేదు. అంచేత వీలు దొరికినపుడల్లా ఆవిడను వెతికే ప్రయత్నంలో కూడా పడ్డాను.

ఒకనాడు 'బాబు' వచ్చిందోతూ.

చాలా దూరాన ఉన్న ఓ చిన్న గ్రామం పేరు చెప్పి అక్కడి అడ్రసిచ్చి అక్కడ ఓ ఫంక్షనుకెళ్ళి రమ్మనమని చెప్పాడు. 'సరే'నని కెమేరా తీసుకొని లైటు కుర్రాణ్ణి వెంటపెట్టుకొని బయలుదేరి వెళ్ళాను. బాబు చెప్పిన టైంకు గంట వెనక అడ్రసుకు చేరుకోగలిగాను. బస్సు ప్రయాణాలు గదా! ఓ బస్సులో వందమంది ఉంటారు అనుకుంటే ఓ బస్సులో అసలు మనుష్యులే ఉండరు. ఈ జనం స్వభావం కూడా అంతే. అయిదు నిముషాలు ఓపిక చేయలేరు. అతివృష్టి అనావృష్టి అనిపిస్తుంది. ఇదిగో వీడియో కెమేరా కుర్రాడొచ్చాడోయ్ అన్నదెవరో బయట రిక్షాదిగుతుంటే. నలుగురొచ్చి సామాన్లు అందుకొని లోనికి లాక్కుని పోయారు అరక్షణంలో. నేను వాళ్ళని విదిలించుకొని కెమేరా సెట్ చేసుకొని లైటు కుర్రాడికి చెప్పాల్సింది చెప్పి కెమేరాలో కన్నుపెట్టాను. కెమేరా ఆన్‌చేసాను ఒకచోట కన్ను కదలక మోరాయించింది పైగా రెప్పవాలలేదు. 'లత' శ్రీలత నా శ్రీలత అని పెద్దగానే అని కెమేరాలో నుంచి తలతీసాను. ఇంతలోనే నా భుజంపై ఓ చేయిపడింది.

'ఇదిగో' ఇక్కడ చాలుగానీ మా వాళ్ళంత అక్కడ ఉన్నారు అటురా! అన్నాడు ఈ గొంతు ఎక్కడ విన్నాను అనుకుంటూ వెనక్కి తిరిగాను.

'దొరై'

దొరై! నువ్వా? ఈ ఫంక్షన్ నీదా? ఏదో సీమంతం అన్నారు? ఎవరికేమిటి? అనడిగాను.

దొరై నన్ను గమనించి ఓ మీరా! బావున్నారా! అన్నాడు ఆప్యాయంగా అక్కడుంది శ్రీలతే కదూ అన్నాను.

తలూపాడు అవునన్నట్లు.

ఇక్కడెందుకుంది? అన్నాను ఆతృతగా.

నవ్వాడు ఓ క్షణం నన్ను తేరిపారచూసి శ్రీలతా. నేనూ పెళ్ళిచేసుకున్నాం. మీరు వచ్చాక ఫంక్షను శ్రీలతదే! సీమంతం జరుపుకుంటూంది అని మీకు లత కలువలేదు గదా! రాండి చూదువుగాని అంటూ ముందుకు నడిచాడు.

సమ్మెట దెబ్బలు తలపై పడ్డట్టనిపించింది.

శ్రీలతను నువ్వు పెళ్ళాడావా? అన్నాను గొంతు పెగల్చుకొని.

ఆ! ఆవిడ భర్తను కోనేరు నుంచి బయటకు తీసింది నేనే గదా! ఆ గౌరవం ఉంది నాపైన లతకు. అందుకే అడిగాను. ఏడ్చింది ఓదార్చును. లతంటే నాకూ కోరిక ఉంది గనుక మళ్ళీ అడిగాను. మాట్లాడలేదు, మౌనం అర్ధాంగీకారం కదా. ఆ ధైర్యంతో ముహూర్తం పెట్టించాను. కాదనలేదు. నా ఇల్లాయింది అన్నాడు.

దొరైని అక్కడికక్కడే నరికిపోగులు పెట్టాలని పించింది నాకు. •

దొరై! నేను శ్రీలత భర్తను చంపించిందెందుకు? అడిగాను అరుస్తున్నట్టు.


'ష్!' అరవకు. అది బిజినెస్ డీల్. పని చెప్పావు. దానికి మజూరీ ఇంత ఇస్తానన్నావు. నేను చేసిపెట్టాను. అంతటితో మనకున్న సంబంధం కట్. అంతేనా? అన్నాడు.

'ఓరి భ్రష్టుడా?' అనిపించింది. శ్రీలత ఎదురుగా వెళ్ళాను.

'శ్రీలతా' అని పిలిచాను.

సిగ్గు దొంతర్లలో ఏవో లోకాలలో తేలియాడుతున్న శ్రీలత మెల్లిగా కళ్ళు తెరచింది. నన్ను చూసింది గుర్తించింది కానీ.

కనీసం లేచి దగ్గరకు రాలేదు. బావున్నావా? అని పలకరించలేదు. I Love You Darling అని పరుగెత్తుకుంటూ వచ్చి మెడను వాటేసుకుంటుం దనుకున్నాను. కానీ కానీ అసలు నీకక్కడ ఏంపని?




అన్నట్టుగా చూసింది. నా ఎదురుగ్గా అరక్షణం నిల్చోలేకపోయింది. గబుక్కున లేచి విసురుగా లోనికి వెళ్ళిపోయింది.

"ఈ శ్రీలత కోసమేనా కళ్ళు కాయలు కాచేలా ఇప్పటిదాకా ఎదురుచూసింది? ఈ శ్రీలత కోసమేనా గుడ్డి భర్తను చంపించింది?

ఈ శ్రీలత కోసమేనా తనువూ మనసూ అహర్నిశలూ పరితపించింది?

ఈ శ్రీలత కోసమేనా ఒక్కసారి కనిపిస్తే చాలు అని పడిగాపులు కాచింది.

అవును!

అవును!

ఆవిడే శ్రీలత. ఆ కనిపించే ఆవిడే నా శ్రీలత. 'శ్రీలతా శ్రీలతా' అని గొంతు పగిలేలా అరవాలనిపించలేదు. అసలక్కడ ఓ క్షణం కూడా నిలుచోబుద్ధికాలేదు. 'దొరై' నైపు తిరిగి నేను వెళ్తున్నాను అని కెమేరా పట్టుకొని బయటకు నడిచాను. 'దొరై' ఏదో అంటున్నా వినిపించుకో లేదు. ప్రేమతత్వం ఎంత గొప్పదయినా ప్రేమ ఎంత పవిత్రమైందయినా ఈ సృష్టి సర్వస్వం ప్రేమ మయమే అన్నా... అనుకున్నా.

ప్రేమ అంటే...

ఒట్టి మానసికపు అవ్యక్త దశ యొక్క ఊగిసలాట తప్ప వేరుగా అనిపించదు అయినా...

ప్రేమ మధురమైందే అనంతమైందే అజరామరమైందే.

కానీ... పిచ్చిది... అనిపించింది. ●